# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 22-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:334 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## విశాఖలో అమ్మాయిల టీ20

శ్రీలంక మహిళల జట్టుతో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు బౌలింగ్ ప్రదర్శన చేసింది. విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, శ్రీలంకను నిరీ?త 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 121 పరుగులకే కట్టడి చేసింది. అనంతరం 122 పరుగుల సులువైన లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా, నిలకడగా ఆడుతూ విజయం దిశగా సాగుతోంది.

### ప్రభుత్వాన్ని అడుగడుగునా
# నిలదీస్తూనే ఉంటాం
### రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు: కేసీఆర్

- చాలాకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు
- నేను చనిపోవాలని శాపాలు
- రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది?
- రాష్ట్రాన్ని రక్షించుకుంటాం




**హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరించారు. రెండేళ్లు ఆగామని, ఇక ఆగేది లేదని, ఇకపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది... ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు. గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు.పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కరా?టక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు.



### ఎంజీఎన్ఆర్ఈజీప శకం
# సమాప్తం

- 'వీబీ-జీ రామ్ జీ'కి రాష్ట్రపతి ఆమోదముద్ర
- రాష్ట్రపతి ఆమోదంతో అమల్లోకి వీబీ-జీ రామ్ జీ బిల్లు
- గ్రామీణ ఉపాధి పనిదినాలు 100 నుంచి 125కి పెంపు
- ఇకపై నిధుల భారం కేంద్రం, రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో
- మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై విపక్షాల తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ) స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేశారు. 'వీబీ-జీ రామ్ జీ'గా పిలిచే ఈ బిల్లు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది.



### సౌతాఫ్రికాలో కాల్పుల
# కలకలం

- 9 మంది మృతి
- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన

**డిసెంబర్21,(నిజం చెపుతాం)**
సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జోహన్నెస్‌బర్గ్ శివారులోని ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి.



### ముంబై
# మున్సిపల్ పోరు

- బీఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తుందన్న పార్టీ ఇన్‌చార్జ్ రమేశ్
- - అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టీకరణ
- అవినీతి, పాలనా వైఫల్యాలపై చార్జ్‌షీట్ విడుదల చేస్తామన్న నేత

**డిసెంబర్21,(నిజం చెపుతాం)**
మహారాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రతిషా'త్మకమైన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది. రాబోయే ఎన్నికల్లో పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రమేశ్ చెన్నితల స్పష్టం చేశారు.

### ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం
# పెద్ద పొరపాటు

- కోల్ కతాలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు
- హాజరైన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ఆర్ఎస్ఎస్ పట్ల చాలామందిలో అపోహలు ఉన్నాయని వెల్లడి




**న్యూఢిల్లీ,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా కోల్ కతాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ గురించి చాలామందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి 'క్రిస్మస్' వ్యాఖ్యలపై
# బీజేపీ ఫైర్

**సూర్యుడు కూడా సోనియా వల్లే ఉదయిస్తాడని చెబుతారేమో అంటూ బీజేపీ సెటైర్**

- సోనియా వల్లే తెలంగాణలో క్రిస్మస్ చేసుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- సోనియా గాంధీ చేసిన త్యాగాలే అందుకు కారణమని వెల్లడి
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన బీజేపీ జాతీయ నేతలు

**హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిన్న క్రిస్మస్ వేడుకల్లో చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతకీ రేవంత్ రెడ్డి ఏమన్నారంటే... ఇవాళ క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్రంలో చేసుకుంటున్నామంటే అందుకు సోనియా గాంధీ చేసిన త్యాగాలే కారణమని అన్నారు.





# కొండెక్కిన కోడిగుడ్డు ధర

- రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8
- ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం
- మరో రెండు నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం

**హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
సామాన్యుడి పౌష్టికాహారమైన కోడిగుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు రికార్డు స్థాయికి చేరడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కొద్ది నెలల క్రితం రిటైల్ మార్కెట్లో రూ.5 నుంచి రూ. 6 వరకు పలికిన ఒక్కో గుడ్డు ధర, ప్రస్తుతం రూ.8కి చేరింది.

### ఎన్నికల మేనిఫెస్టో గురించి ఎప్పుడైనా
# సమీక్షించారా?

- ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని స్పష్టం చేయాలి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు హామీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలకు వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
తెలంగాణలో రైతులకు, ఇతరులకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీనికి బహిరంగ లేఖ రాశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో సోనియా గాంధీ అభయహస్తం పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించిందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు హామీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలకు వ్యక్తిగతంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు పూర్తి సంవత్సరాలు పూర్తి చేసుకుంది. మీరు (సోనియా గాంధీ), రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో స్థితి గురించి ఎప్పుడైనా సమీక్షించారా..?

### భారతదేశం
# ఓ ఆధ్యాత్మిక కేంద్రం

- ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపరాష్ట్రపతి
- శాంతి, సామరస్యం, ఆధ్యాత్మికతను హార్ట్‌ఫుల్‌నెస్ ప్రోత్సహిస్తోంది
- భావోద్వేగాలను అదుపులోఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోంది
- మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి



**హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం)**
రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం ఆదివారం జరుగుతుంది. నందిగామలో ఉన్న కన్హా శాంతి వనంలోని హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష?న్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ముందుగా అభినందనలు తెలిపారు. శాంతి, సౌమరస్యం, ఆధ్యాత్మికతను హార్ట్‌ఫుల్‌నెస్ ప్రోత్సహిస్తోందని, అందరూ ధ్యానం చేసేలా ప్రోత్సహిస్తున్నారని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. భావోద్వేగాలను అదుపులోఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోందని, ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుందని, మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచించారు.

# సింగరేణి ఆవిర్భావ ఉత్సవాలపై యాజమాన్యం వైఖరిని నిరసించండి

**- డిసెంబర్ 23 న,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన లో పాల్గొనండి..**
**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను**



రామగుండం డిసెంబర్ 21,( నిజం న్యూస్)సింగరేణిలో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల సమక్షంలో..యాజమాన్యం ఎంతో ఆర్భాటంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ఆకస్మికంగా.. ఎలాంటి ప్రాధాన్యత లేని కార్యక్రమంగా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించడం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో.. ఆయన పాల్గొని మాట్లాడుతూ,కన్నతల్లి లాంటి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని ఇంట్లో పండగ లాగా నిర్వహించుకునే కార్మికులు యాజమాన్యం నిర్ణయం పట్ల ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు.సింగరేణి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం వల్ల కార్మికులు స్ఫూర్తి పొందుతారని,భవిష్యత్తు ఉత్పత్తి లక్ష్యాల సాధన పట్ల పునరంకితమౌతారని, కార్మికుల కుటుంబ సభ్యులు,పిల్లలు ఒకచోట చేరి మేమంతా ఒకటే అని భావనలో ఉంటారని ఆయన అన్నారు.ఉత్తమ కార్మికులు పొందే బహుమతులు, విద్యార్థులు పిల్లల ప్రతిభకు గుర్తింపులు,కార్మికుల కుటుంబాలు పిల్లలు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు సింగరేణి సేవా సమితి కార్యక్రమాలు, సింగరేణి కుటుంబంలో ఒక గొప్ప అనుభూతిగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలు మిగులుస్తాయని,కానీ యాజమాన్యం సింగరేణి కార్మికుల కుటుంబాల సంతోషంలో ఆనందంలో.. నీళ్లు చల్లి సింగరేణిలో నిరాశను నింపటంపట్ల సింగరేణి కుటుంబాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయని,అవసరం లేకపోయినా రకరకాల కారణాలతో కోట్లాది రూపాయల కార్మికుల కష్టార్జితమైన లాభాల్ని సింగరేణి నిధుల్ని అప్పనంగా బయట వ్యక్తులకు ఖర్చుపెడ్తున్న యజమాన్యం సింగరేణి సంస్థకే తలమానికమైన సింగరేణి తల్లి ఆవిర్భావ దినోత్సవానికి ఖర్చు పెట్టడానికి నిరాకరించి మొండిచేయి చూపడం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యతిరేకించడం జరిగిందని,దీని పై యాజమాన్యం కు మా అగ్ర నాయకత్వం లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.డిసెంబర్ 23 న, సింగరేణి వ్యాప్తంగా.. నల్ల బ్యాడ్జీలను ధరించి సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రోజున కార్మిక వర్గమంతా యాజమాన్యం వైఖరిని నిరసించాలని ఏఐటియుసి పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు.కనుక కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని,ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్,నాయకులు మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న,గొడిశల నరేశ్,సదా మల్లేష్,పంచిక సదయ్య,సమ్మయ్య, రాజేష్,ఊరడి అంజయ్య,రామకృష్ణ కిరణ్,ఆర్.సమ్మయ్య,నల్ల మహేష్,కండే కీర్తి శేకర్, పొన్నం రంజిత్, నిమ్మతి శివ,నవీన్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా మిషన్ లో భాగంగా భూపాలపల్లిలో బైస్కిల్ ర్యాలీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 21: ఫిట్ ఇండియా మిషన్ పిలుపు మేరకు "సండేస్ ఆన్ బైస్కిల్" కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించి, ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక డా. బి.ఆర్. అంబేడ్కర్ క్రీడా మైదానం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు బైస్కిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా చిర్రా రఘు మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో సైక్లింగ్‌ను అలవాటుగా మార్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ ఫిట్ ఇండియా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వేదికపై మెరిసిన జిఎస్కేడి కరాటే అకాడమీ






**- నర్సంపేట కరాటే విద్యార్థుల పతకాల వర్షం- మాస్టర్ షేక్ జానీ, పి. శ్రీనాథ్ శిక్షణలో విజయాలు**
**- 3000 మందితో నిర్వహించిన జాతీయ ఛాంపియన్‌షిప్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 21(నిజం న్యూస్)హనుమకొండ జిల్లా జగరయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన 4వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్%-%2025లో నర్సంపేటకు చెందిన జిఎస్కేడి కరాటే అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు, పతకాలు సాధించారు.

ఈ జాతీయస్థాయి పోటీలను బి ఎం ఆర్ అకాడమీ ఆర్గనైజర్, హనుమకొండ కిక్ బాక్సింగ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బండారి సంతోష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా, తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుంచి సుమారు 3000 మంది కరాటే బాల బాలికలు పాల్గొన్నారు.

విజేతల వివరాలు

5 సంవత్సరాల కటాస్ విభాగం

%ాఖ%. అప్పత్వకల్ కాసియా %-% బంగారు పథకం

12 సంవత్సరాల కటాస్ విభాగం (బంగారు పథకాలు)

పెండ్యాల హన్సిక, నాదం సాన్వి, ఎం. పల్లవి, ఎ. కీర్తన, పి. హర్షిత్ రావ్, టి. శివ సాయి, ఎ. శాన్విక్, రిషి ఎం. చక్రాద్రి చారి, కె. సిద్ధార్థ ఆకిర

15 సంవత్సరాల కటాస్ విభాగం

మొదటి బహుమతులతో బంగారు పథకాలు

13 సంవత్సరాల కటాస్ విభాగం (వెండి పథకాలు)

ఎం. వర్షిని, పి. అనూష, పి. మోక్ష, పి. భవిష్య, ఈ. శ్రీనిధి, ఆర్. విఘ్నేష్, టి. శ్రీయాన్స్, డి. సాయి తేజ, డి. చరణ్ నిహాంత్ పటేల్

కాంస్య పథకాలు

ఎ. సింధు శ్రీ, జి. అరుంధతి, సిహెచ్. మణికంఠ, జె. మణిచంద్ర

కోచ్‌లకు అభినందనలు

ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మాస్టర్ షేక్ జానీ మరియు మాస్టర్ పి. శ్రీనాథ్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ముఖ్య అతిథులు %ు% ప్రశంసలు

విజేతలనుజి

వరంగల్ ఎమ్మెల్యే నాయిని నరేందర్ రెడ్డి ,

గ్రాండ్ మాస్టర్ పి. వెంకటేశం ,

హనుమకొండ కిక్ బాక్సింగ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బండారి సంతోష్ ,

మదర్స్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ పి. రమేష్ మరియు ఇతర మాస్టర్లు అభినందించారు.

జాతీయ స్థాయిలో నర్సంపేటకు చెందిన జి ఎస్ కే డి కరాటే అకాడమీ విద్యార్థులు విజేతలుగా నిలవడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు.

# పట్టుదలతో డాక్టరేట్ సాధించిన జడ్చర్ల నివాసి





జడ్చర్ల డిసెంబర్ 21, (నిజం చెపుతాం) జడ్చర్ల ఆర్యవైశ్య ముద్దుబిడ్డ శ్రీ వీర బొమ్మ చిరంజీవి పద్మల రెండవ కూతురు ఎంతో పట్టుదలతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎవరు సాధించలేని ఫార్మాస్యూటికల్ రంగంలో మొదటిసారిగా సకాలంలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టా కుమారి వీరబొమ్మ హరిత శ్రీ సాధించడం ఆర్యవైశ్యులకు ఎంతో గర్వకారణమనిలి పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అధ్యక్షులు ఎలిశెట్టి మురళీకృష్ణ తెలిపారునిన్ననేషనల్ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లి ( ఎన్ ఐ పి ఈ ఆర్)%-%హైదరాబాద్ వారిచే ఫార్మాస్యూటిక్స్‌లో డాక్టరేట్ విజయవంతంగా అందుకున్నారు. ఈ అద్భుతమైన మైలురాయి ఈమె అంకితభావం, పట్టుదల మరియు ఔషధ పరిశోధనలో శ్రేష్ఠతకు నిజమైన ప్రతిబింబం హరిత శ్రీ గా చెప్పవచ్చు.4 భారతీయ పేటెంట్లు మరియు 10 కంటే ఎక్కువ అంతర్జాతీయ పీర్-రివ్యూడ్ ప్రచురణలతో సుసంపన్నమైన ఈమె డాక్టరల్ ప్రయాణం, వీరి ఆవిష్కరణ, శాస్త్రీయ దృఢత్వంలి మరియు ఫార్మాస్యూటిక్స్ రంగానికి అర్థవంతమైన సహకారాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ విజయాలు ఫార్మాస్యూటిక్స్ విభాగానికి గర్వకారణం కావడమే కాకుండా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆశావహ పరిశోధకులకు ప్రేరణగా కూడా పనిచేస్తాయి. ప్రభావవంతమైన పరిశోధన మరియు వీరి విద్యా మరియు వృత్తిపరమైన కెరీర్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాము అని జడ్చర్ల ఆర్యవైశ్య ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీ ఎలిశెట్టి మురళీకృష్ణ ప్రధాన కార్యదర్శి శివకుమార్, మరియు ఆర్థిక కార్యదర్శి తిరుపతి ఒక ప్రకటనలో తెలియజేశారు

# ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై ఆశీర్వదించండి

**- దామరవంచ సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్**




గూడూరు ప్రతినిధి డిసెంబర్ 20 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఆశీర్వాదంతో ప్రజల దీవెనలతో భారీ మెజార్టీతో గెలిపించిన సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఈనెల 22న సోమవారం ఉదయం 10 గంటలకు దామరవంచ గ్రామపంచాయతీ నందు నిర్వహించ తలపెట్టిన ఇట్టి కార్యక్రమానికి దామరవంచ నాయకులు ప్రజలు యువకులు పార్టీ కార్యకర్తలు పాత్రికేయ మిత్రులు సకాలంలో విచ్చేసి నిండు మనసుతోని ఆశీర్వదించాలని తెలియజేసిన దామరవంచ గ్రామపంచాయతీ సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్

# నడిగడ్డ శైలజ జనసేన పార్టీలో చేరిక



తొర్రూరు డిసెంబర్ 21(నిజం చెప్పుతాం) ఈరోజు జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో ఆదివాసుల రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ని జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి గౌరవంగా స్వాగతించడం జరిగింది శైలజ తో పాటు నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలో 50: మంది వీర మహిళలు జనసేన పార్టీలో చేరడం జరిగింది వీర మహిళలకు నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ జనసేన పార్టీ కండువా కప్పి గౌరవంగా పార్టీలోకి స్వాగతించడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నగేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఆశయాలు సిద్ధాంతాలు పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల వద్దకు తీసుకెళ్లడమే నా జీవితా కర్తవ్యం అని ఇదే విధంగా ఆరు మండలాల్లో చేరికలు ఉన్నాయని అధినేత స్థాపించిన జనసేన పార్టీని నియోజకవర్గంలో ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం శ్రమిస్తానని రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలలో జనసేన పార్టీ దూసుకుపోతుందని ఇన్చార్జి వెల్తూరి నగేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తొర్రూరు మండల నాయకులు గట్ల సతీష్ జక్కుల శంకర్ గాడి పెల్లి సంతోష్ చింతల మధు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలను విజయవంతం చేయండి..

**- రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

రామగుండం డిసెంబర్ 21,( నిజం న్యూస్)రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో.. రామగుండంలోనే, అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం అన్నారు. ఆది వారం స్థానిక భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,డివిజన్లలో ఉన్న సమస్యలను తీసుకొని ఆయా డివిజన్లోని ప్రజలను కలుపుకొని పోరాటాల నిర్వహించాలని తద్వారా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో.. ప్రజల ఆదరణ లభిస్తుందని అన్నారు.అదేవిధంగా భారతదేశంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని,జనవరి 18న,ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని,పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు,ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు.పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా..ఈ నెల 26న వాడవాడలా ఎర్రజెండా లు ఎగురవేసి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్,కామ్రేడ్ గౌతం,గోవర్ధన్, యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్,నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్ లు మాట్లాడారు.కామ్రేడ్ మార్కాపురి సూర్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో..కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య,మాటేటి శంకర్,తోడుపునూరి రమేష్ కుమార్,మడికొండ ఓదెమ్మ,అసల రమ శనిగరపు చంద్రశేఖర్, రేణుకుంట్ల ప్రీతం, రంగు సీను,సంకె అశోక్,సిరిసిల్ల మల్లేష్,పడాల కనక రాజ్,ఎం ఎ గౌస్,తదితరులు పాల్గొన్నారు.



# గచ్చుబావి పునరుద్ధరణ కోసం తరలివచ్చిన యువకులు




జడ్చర్ల డిసెంబర్ 21, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట పునరుద్ధరణ కార్యక్రమాలు 22వ రోజు.. పెద్ద మొత్తంలో తరలివచ్చిన ఎన్సిసి మరియు గ్రామ యువకుల సహకారంతో కొనసాగాయి .గచ్చు బావి ప్రాంగణంలో ఉన్న మట్టిని రాళ్లను పూర్తిగా తొలగించి మెట్ల మీద పేరుకుపోయిన దుమ్మును గూర్చి నీటుగా కడిగారు. 22 రోజులుగా ప్రతిరోజు స్వచ్ఛందంగా వస్తున్న ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో గచ్చుబావి పునరుద్ధరణ కార్యక్రమం వాడివడిగా సాగుతుంది. గచ్చి బాబుని పూర్తిగా సర్వాంగ సుందరంగా పునర్నిర్మించి వినియోగంలోకి తీసుకురావడానికి దాతల సహకారం చాలా అవసరం. ఈ సందర్భంగా గచ్చిబావి కమిటీ ఆధ్వర్యంలో త్వరలోనే ఒక కార్యాచరణ మొదలు పెడతామని తెలియజేస్తున్నాము. 31 డిసెంబర్ నాడు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని ఉదయం 10 నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు గచ్చిబౌలి కమిటీ ఒక ప్రకటనలో తెలియజేస్తుంది ఈ హనుమాన్ చాలీసా కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాల్సిందిగా గచ్చుబావికి పూర్వ వైభవం తేవడానికి మీడియా తమవంతు కృషి చేయాలని కోరుకుంటున్నాం. స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థినులు వృక్షశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ సదాశివయ్య గచ్చిబౌలి కమిటీ, జయపాల్ కౌన్సిలర్ బుక్క మహేష్ పాలవాది వంశస్థుడు రామన్న.. భానూరి సాయి రామ్. వెంకటేష్ , రాజు. శివాజీ, తదితరులు పాల్గొన్నారు

# జననేతా...వర్ధిల్లు వెయ్యేళ్లు

**- అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు..**
**- నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తల కోలాహలం**
**- జగన్ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకున్న పార్టీ శ్రేణులు**






నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో): అలుపెరగని యోధుడు... ప్రజా సంక్షేమ రథసారథి...అభివృద్ధి ప్రదాత...జనహృదయ విజేత వైయస్ జగన్ కి అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి,మరియు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ శ్రేణులు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అనపర్తి వై.ఎస్. ఆర్. సిపి కార్యాలయంలో తెలియచేసారు.ఆదివారం ఉదయం అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వైయస్ జగన్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ పాలనలో రాష్ట్రంలో అమలైన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు గుర్తు చేసుకున్నారు. జగన్ నాయకత్వంలో పేదల జీవితాల్లో వచ్చిన మార్పును ఆయన కొనియాడారు. అనపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జగనన్న జన్మదిన వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జగన్ అభిమానులు నియోజకవర్గం పరిధిలో పుట్టినరోజు విషయంలో కేకులు కట్ చేసి, బాణాసంచా కాల్చి పార్టీపై ఉన్న అభిమానం వారు చాటు కుంటున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో... డిసెంబర్ 21...నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం కోట హరిజన పేట అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ నందు ఆదివారం ఉదయం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, మెడికల్ ఆఫీసర్ హేమ సుధీర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వారిని సరదాగా లాలించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ.... ఐదు సంవత్సరాల నిండిన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పోలియో రహిత సమాజం మనందరి ఆశయం కావాలన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. ఆర్.రాజు,కూటమి నాయకుడు గొల్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 54 లక్షల మందికి పైగా పిల్లలకు పోలియో చుక్కలు

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**



కాకినాడ, డిసెంబర్ 21 (నిజం ప్రతినిధి):ఆదివారం కాకినాడ రామారావుపేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్.. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఇతర అధికారులతో కలిసి హాజరై, ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని జిల్లాల్లో 98,99,300 డోస్ లు అందుబాటులో ఉంచామన్నారు. 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా పటిష్ట చర్యలు చేపట్టమన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5 ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్ లలో పోలియో చుక్కలు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 98,99,300 డోస్ లను అన్ని జిల్లాలలో అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. రాష్ట్రంలో అన్ని వైద్యశాలలో, ప్రాథమిక వైద్యశాలలు, పాఠశాలలు,బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, మేళాలు, బజార్లు, పర్యాటక ప్రదేశాలలో 1140 మొబైల్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా 5ఏళ్ల లోపు పిల్లలందరికీ (పుట్టగానే, 6 వారాలకు, 10 వారాలకు, 14 వరాలకు, 16 నెలలకు ) 5 డోస్ ల పోలియో (ఓపీవీ) చుక్కల్ని వేస్తున్నరన్నారు. పల్స్ పోలియో రోజున చిన్నారులకు వేసే రెండు చుక్కలు వారి నిండు జీవితానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. వైద్య కళాశాలలు పీపీపీ విధానం ద్వారా నిర్మించడాన్ని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయని, కేంద్రంలో పీపీపీ విధానం ఆమోదించినప్పుడు ఆ పార్టీ పార్లమెంటు సభ్యులు దానికి మద్దతు పలికారని, అప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదని ఎమ్మెల్యే కొండబాబు ప్రశ్నించారు. పీపీపీ మోడల్ ను ప్రతిపక్ష పార్టీ వ్యతిరేకించడం కేవలం రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ జె. నరసింహ నాయక్, డీసిహెచ్ఎస్ లావణ్య కుమారి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్వీవీ.సత్యనారాయణ, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి. రామారావు, వివిధ పార్టీల నాయకులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ సతీష్ రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 21...నిజం చెపుతాం న్యూస్...డిసెంబర్ 21 న అంతర్జాతీయ పోలియో దినం సందర్భంగా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సచివాలయంలో ఆరోగ్య సిబ్బంది,ఏ.ఎన్.ఎం. వెంకటరమణ ఆధ్వర్యంలో "ప్రతీసారి రెండు చుక్కలు పోలియో పై నిరంతరంగా విజయం"కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, చింతపల్లి వీరభద్రరావు విచ్చేసి అప్పుడే పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. గ్రామంలో 149 మంది పిల్లలకు గాను 135 పిల్లకు పోలియో చుక్కలు వేసినట్లు ఏ.ఎన్.ఎం వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.నరహరశెట్టి సత్తిబాబు, ఆరోగ్య,అంగన్వాడీ,రెవిన్యూ సిబ్బంది,వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు





కాకినాడ డిసెంబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినాడలో భారతరత్న,మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి ఉత్సవములలో భాగంగా "అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర" లో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలసి పాల్గొన్న అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ,కాకినాడ సిటి నియోజకవర్గ శాసనసభ్యులు వనమాడి కొండబాబు,ప్రతిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 21..నిజం చెపుతాంన్యూస్...రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు కళాశాల ప్రాంగణంలో జరిగిన విద్యార్థుల గ్రీవెన్స్ సెల్ కు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ విద్యా సంబంధిత సమస్యలు, ఫీజులు, స్కాలర్షిప్లు, హాస్టల్ వసతులు, ఉద్యోగ అవకాశాలు, ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్లో త్రాగునీటి సమస్యలు, బస్సు సౌకర్యం తదితర అంశాలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. అవసరమైన చోట విధానపరమైన మార్పులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల ఒత్తిడిని జయించి , అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యను ప్రోత్సహిస్తూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 123 మంది విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరు చదువుకు దూరం అవ్వకూడదనే ఉద్దేశంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. విద్యకు సంబంధించి ఏ సమస్య ఉన్న తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సీడాప్ ద్వారా ఉచిత వసతి భోజనం కల్పించి శిక్షణ ఇస్తామని జేడీఎం కిరణ్ మంత్రి కు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం ప్రాంతాల వారు వినియోగించుకోవాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి సుభాష్ కు విద్యార్థులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారుల భవితకు 'రెండు చుక్కలు' రక్ష ఘనంగా పల్స్ పోలియో



కాకినాడ రూరల్, డిసెంబర్ 21 (నిజం ప్రతినిధి): భావి భారత పౌరులైన చిన్నారులను పోలియో మహమ్మారి నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మాజీ జడ్పీటీసీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని చీడిగ, ఇంద్రపాలెం, గంగనాపల్లి, స్వామి నగర్ వంటి ప్రాంతాల్లోని ఎస్ఆర్ఎంటీ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు పోలియో పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎందరో చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో నరకయాతన అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావుతో పాటు స్థానిక నాయకులు కొండా వినాయక్, శ్రీరాములు గవర, సూరంపూడి రాజు, దమ్ము నూకరాజు, కర్రి శంకర్, భాస్కర్ నమ్మి, దొడ్డి రాము, కుడుపూడి వీరబాబు, మలిచట్ల వరలక్ష్మి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు భారీ సంఖ్యలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మదనపల్లెలో కరెంట్ సాక్తో రైతు మృతి

**- నాలుగు రోజుల వ్యవధిలో ఇద్దరు రైతులు మృతి..**
**- ఎలక్ట్రికల్ శాఖ అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం...**






నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో) :అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో కరెంట్ షాక్ కొట్టి ఒక రైతు మృతి చెందారు. గతంలో ఒక రైతు మృతి చెందిన సంఘటన మరువక ముందే, మరో ఘటన చోటుచేసుకొంది. నిమనపల్లిలో కరెంట్ షాక్ కొట్టి మరో రైతు స్థానిక ఎలక్ట్రికల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మరో రైతును బలిగొన్న సంఘటన ఎలక్ట్రికల్ అధికారుల నిలువెత్తు నిదర్శనానికి కారణం అయ్యింది. వివరాలలోకి వెళితే అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మండలం, ఎనమలవారిపల్లి వద్ద శనివారం ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యానికి నేల వేలాడుతున్న విద్యుత్ వైర్లను తాకి రైతు చంద్రశేఖర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన స్థానికులు మరువక ముందే,ఆదివారం నిమనపల్లి మండలం, ముస్తూరు పంచాయతీ, దిగువపల్లిలో కొబ్బరి చెట్టుకి కాయలు కోస్తున్న యువ రైతు శ్రీనివాసులకు విద్యుత్ వైర్లు తగులుకొని వేలాడుతున్న సంఘటన చోటు చేసుకొంది. విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరి ఇద్దరి ప్రాణాలను బలికొందని, విద్యుత్ వైర్లు తగిలి శ్రీనివాసులు కరెంటు షాక్ కొట్టి చెట్టు పైనే మృత్యువాత చెందాడని స్థానిక రైతులు పేర్కొన్నారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు రైతులు కరెంటు షాక్ కొట్టి చనిపోవడంతో జిల్లాలో ట్రాన్స్కో అధికారుల తీరు తీవ్ర చర్చనీయాంసంగా మారింది. ట్రాన్స్కో అధికారులు రైతుల పొలాల వద్ద ఉన్న లైన్లను పరిశీలించక పోవడం, లైన్ మ్యాన్లు విద్యుత్ లైన్ల విషయంలో,పర్యవేక్షణ చిత్తశుద్ధి లేకపోవడం, ఈ రెండు సంఘటనలకు నిలువెత్తు నిదర్శనంగా సాక్ష్యాలుగా ఇద్దరు రైతులు ప్రాణాలు బల్గోనడంగా మారాయని, ఇవే కాకుండా వన్యప్రాణులను వేటాడడానికి వేటగాళ్లు తీసిన కరెంటు ఉచ్చులో చిక్కుకొని మదనపల్లి నియోజకవర్గంలోని పలువురు వ్యక్తులు ఏడాది వ్యవధిలోనే విలువైన ప్రాణాలను పోగొట్టుకున్నారని రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న లైన్ మాన్ లను మార్చి, స్థానిక లైన్లను పునరుద్ధరణ చేసి రైతులు చావులకు అడ్డుకట్ట వేసి, స్థానిక ట్రాన్సకొ ఏఈ లను రైతుల చావుకు బాధ్యులను చేస్తూ,వారు చేసిన పొరపాటుపై అశ్రద్ధ వహించినందుకు, వారిపై కేసులు నమోదు చేసి, ఉద్యోగాల నుంచి ప్రభుత్వం తొలగించి మృతుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సత్యదేవుని సాక్షిగా' దాన' దోపిడి

**- అన్నవరం స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితుడు బరితెగింపు..**
**- అన్నవరం స్వామి పరువు తీస్తున్న వ్రత పురోహితులు..!**
**- పాలకొల్లు వేదికగా 3000 కలశాల సామూహిక వ్రతాల్లో అరాచకం**
**- ఉచితం పేరుతో లక్షల దోపిడీ..!**
**- ఈవో కళ్ళముందే దానాల పేరిట బెదిరింపులు..**
**- భక్తులను భ్రమలో ముంచి జేబులు ఖాళీ చేసిన వైనం..**
**- గతంలో శిక్ష పడ్డ వారికే పెద్ద పేట వేసిన వైనం..**
**- ఈ అక్రమ వసూళ్లపై అన్నవరం నూతన ఈవో త్రినాధ రావు సమాధానం చెప్పాలంటూ భక్తులు డిమాండ్..**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):భక్తి పునాదులపై దోపిడీ సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్న అన్నవరం వ్రత పురోహితుల బాగోతం పాలకొల్లు సాక్షిగా ఆదివారం బట్టబయలైంది. పుణ్యం కోసం వచ్చిన భక్తులను 'దానం' పేరుతో మానసిక భయానికి గురిచేసి, ఈవో కళ్ళముందే లక్షలాది రూపాయలు వసూలు చేయడం దేవాదాయ శాఖకే తీరని కళంకం. ఉచిత వ్రతాల ముసుగులో సాగిన ఈ 'దందాను' ప్రశ్నించాల్సిన అధికారులే మౌనముద్ర దాల్చడం వెనుక ఉన్న మర్మమేమిటి..? గతంలో శిక్ష అనుభవించిన వారే మళ్ళీ స్టేజీలెక్కి 'దేవుడి ఫలితం' పేరిట బేరసారాలు ఆడుతుంటే, సామాన్య భక్తుడి నమ్మకానికి దిక్కెవరు..? అక్షరాలా 15 లక్షల రూపాయలకు పైగా అక్రమ వసూళ్ళపై నిగ్గు తేల్చాల్సిన సమయం ఆసన్నమైంది - ఇది కేవలం సామూహిక ఉచిత వ్రతాలు కాదు, స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితుడు మంథా శ్రీరామ్మూర్తి, కథకుడు మల్లాది గురుమూర్తిలు పక్కాగా ప్లాన్ చేసిన పవిత్ర దోపిడీ..!నిజం పత్రిక స్పెషల్ బ్యూరో,సూర్య బ్యూరో కొమ్మాన సతీష్ కలిపి సామాజిక హితం కోసం అందించిన క్షేత్రస్థాయిలో పరిశోధనాత్మక కథనం..పాలకొల్లు నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాలలో, దైవ చింతనతో, కష్టాలు తీరతాయన్న నమ్మకంతో వచ్చిన వేలాది మంది పుణ్యదంపతుల భక్తిని కొందరు స్వార్థపరులు వ్యాపార వస్తువుగా మార్చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పెనుమదం రోడ్డులోని ఆర్ఆర్ రైస్ మిల్లులో ఆదివారం జరిగిన సామూహిక సత్యనారాయణ స్వామి ఉచిత వ్రతాలు భక్తి కంటే ఎక్కువగా 'అక్రమ వసూళ్ల'కే వేదికయ్యాయి. అన్నవరం దేవస్థానం ఈవో త్రినాధరావు ఆదేశాలతో అన్నవరం దేవస్థానం నుంచి స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితులు జరిగిన ఈ కార్యక్రమంలో కొందరు వ్రత పురోహితుల బృదం సాక్షాత్తు దేవుడి సాక్షిగా భక్తులను భయపెట్టి మరీ డబ్బులు వసూలు చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**'దానం ఇవ్వకపోతే ఫలితం దక్కదు' ... పురోహితుల ఉగ్రరూపం**

సుమారు 3000 జంటలు పాల్గొన్న ఈ వ్రతంలో, వ్రతం ముగిసే సమయానికి పురోహితులు అసలు రంగు బయటపెట్టారు. "మీరు చేసిన ఈ వ్రతం ఫలితం దక్కాలంటే దానాలు ఇవ్వాల్సిందే" అంటూ స్టేజీ మీద నుంచే మైకుల్లో హుకుం జారీ చేశారు. గోదానం, గృహదానం, నవగ్రహ శాంతి పేరుతో ప్రతి దంపతుల నుంచి రూ. 501 డిమాండ్ చేశారు. కేవలం వస్త్రదానం అయితే రూ. 251 సమర్పించుకోవాలని నిబంధన పెట్టారు. ఇంటి వద్ద వ్రతం చేసుకుంటే బ్రాహ్మణులకు ఇచ్చే దక్షిణ తరహాలో ఇక్కడ కూడా ఇవ్వాలని, అలా ఇవ్వకపోతే వ్రత ఫలితం దక్కదంటూ భక్తులను మానసిక ఆందోళనకు గురిచేయడం గమనార్హం.

**రూ. 15 లక్షల అక్రమ వసూళ్లు?...**

3000 మంది భక్తుల నుంచి సగటున రూ. 501 వంతున లెక్కగడితే, కేవలం గంటల వ్యవధిలో సుమారు 15 లక్షల రూపాయలు భక్తుల జేబుల నుంచి పురోహితుల చేతుల్లోకి వెళ్లాయి. ఉచిత వ్రతాలంటూ ప్రచారం చేసి, చివరలో ఇలా బలవంతపు వసూళ్లకు పాల్పడటంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో భక్తుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడి శిక్ష అనుభవించిన గురుమూర్తి వంటి వ్యక్తులను ఇలాంటి పవిత్ర కార్యాలకు పంపడం వెనుక ఉన్న మతలబు ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**ఈవో మౌనం.. అంగీకారమా?...**

అన్నవరం దేవస్థానం కొత్త ఈవో వేంద్ర త్రినాధరావు సమక్షంలోనే ఈ తతంగమంతా జరుగుతున్నా, ఆయన మౌనంగా ఉండిపోవడం విస్మయానికి గురి చేస్తోంది. భక్తుల నుంచి బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తుంటే, అధికారుల పర్యవేక్షణ ఏమైంది? ఉన్నతాధికారులు ఏ ప్రలోభాలకు లోబడి ఈ దోపిడీని ప్రోత్సహిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అప్రమత్తంగా ఉండాల్సిన సమయం...**

దేవుడి పేరిట జరిగే సామూహిక కార్యక్రమాల్లో అధికారుల అనుమతి లేని ఏ దానాలు, దక్షిణలు ఇవ్వాల్సిన అవసరం లేదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. భక్తిని ఆసరా చేసుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై తక్షణమే దేవాదాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రశ్నార్థకం:**

అన్నవరం సత్యదేవుని పవిత్రతను బజారున పడేస్తున్న ఇలాంటి వ్రత పురోహితులపై జిల్లా మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు స్పందిస్తారా? లేక ఈ 'దానాల దందా' ఇలాగే కొనసాగుతుందా? వేచి చూడాలి..!

## మానుకోట ఎల్షదాయి చర్చిలో యూత్ సెమీ క్రిస్మస్ వేడుకలు



**- ఘనంగా నిర్వహించిన పాస్టర్లు బ్రదర్ అనుదీప్ అభిషేక్**

మహబూబాబాద్,21, డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మానుకోట పట్టణంలో అనంతరం రోడ్డు ఎక్సైజ్ ఆఫీస్ పక్కన ఉన్న ఎల్షదాయి చర్చిలో ఆదివారం యువత ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ అనుదీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వాక్య ఉపదేశకులు పాస్టర్ ప్రదీప్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై వాక్యాన్ని బోధించారు ఈ సందర్భంగా పాస్టర్ ప్రదీప్ రాజ్ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది కులం, మతం, జాతి, ప్రాంతానికి పరిమితం కాని పండుగ అని, క్రీస్తు జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరుపుకుంటారని తెలిపారు. క్రీస్తు "నేనే మార్గము, నేనే సత్యము, నేనే జీవము" అని చెప్పిన వాక్యాన్ని గుర్తుచేస్తూ, ఆయన ద్వారా తప్ప స్వర్గానికి చేరలేమని వివరించారు యువత త్రాగుడు, మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోకుండా, క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి నిత్య రాజ్యానికి సిద్ధంగా ఉండాలని వాక్యాన్ని బోధించారు. అనంతరం కేక్ కటింగ్, నాటికలు, భక్తి గీతాలతో కార్యక్రమం సందేశాత్మకంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్లు అనుదీప్, అభిషేక్‌తో పాటు ఎస్తేరు జయశ్రీ, ఉదయశ్రీ, సాహితీ, ప్రవీణ్, రంజిత్, చందు, మనోజ్, రవికుమార్, వర్షిత, అనస్వర, మహేష్, జాన్, మత్తయి, రూతమ్మ, లావణ్య, దివ్య, శాంతి, శ్రీదేవి, అనూష, బేబి, ఎలిషమ్మ, అరుణ, నిర్మల, మరియమ్మ, పుష్ప, రిబ్కా, లక్ష్మీ, పరిమళ, కోటి, అంజలి, లలిత తదితరులు పాల్గొన్నారు.




## ధనుర్మాస వేళ హరిదాసులకు అడబాల ట్రస్ట్ ఘన నీరాజనం



కాకినాడ, డిసెంబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్, డిసెంబర్ 21): ధనుర్మాస వేళ తెలుగు లోగిళ్లలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ, సంక్రాంతి సంప్రదాయానికి నిలువుటద్దంలా నిలిచే హరిదాసుల సేవలను అడబాల ట్రస్ట్ ఘనంగా సత్కరించింది. కాకినాడ రూరల్ రమణయ్యపేటలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అడబాల ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో హరిదాసులకు నూతన వస్త్రాలను బహుకరించి గౌరవవందనం సమర్పించారు. గజగజ వణికించే చలిని సైతం లెక్కచేయకుండా వీధివీధినా భక్తిని పంచుతున్న వారి శ్రమను గుర్తించి గౌరవించడం మన సంస్కృతికి ఇచ్చే అసలైన గౌరవమని ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు చాటిచెప్పారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ, హరిదాసులను సాక్షాత్తు ఆ శ్రీకృష్ణ పరమాత్మకు ప్రతిరూపాలుగా అభివర్ణించారు. ధనుర్మాసం పొడవునా సూర్యోదయానికి ముందే నిద్రలేచి, తలపై అక్షయపాత్రను ధరించి, శ్రీకృష్ణుడు, గోదాదేవిలను స్మరిస్తూ తిరుప్పావై పఠించే హరిదాసుల సంప్రదాయం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. హరినామ సంకీర్తనలతో ప్రతి ఇంటిని పునీతం చేసే ఇలాంటి వారిని ఆదరించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ, అంతరించిపోతున్న అచ్చతెలుగు ఆచారాలను కాపాడుకోవాలనే లక్ష్యంతోనే ఈ సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హరిదాసుల కీర్తనలు, వారి విశిష్టమైన వేషధారణ సంక్రాంతి పండుగకు అసలైన నిండుదనాన్ని తీసుకువస్తాయని, ఆధ్యాత్మిక విలువలను గౌరవించడం తమ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, పీవీ సత్యనారాయణతో పాటు పలువురు మహిళలు, స్థానికులు పాల్గొని హరిదాసులకు మర్యాదలు చేశారు. హరినామ స్మరణతో మార్మోగిన ఈ వేడుకను చూసి స్థానికులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

## వార్డ్ మెంబర్ తేరాల బాలశంకర్‌కు మండల కుమ్మరి సంఘం ఘన సన్మానం



ఆలేరు డిసెంబర్ 21 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొలనుపాక గ్రామ వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన కుమ్మరి ముద్దుబిడ్డ తేరాల బాలశంకర్‌ను ఆదివారం ఆలేరు మండల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుమ్మరి కులానికి చెందిన యువకుడు ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం గర్వకారణమని,ఇది సమాజానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు,పేదల సమస్యల పరిష్కారంలో ముందుండాలని తేరాల బాలశంకర్‌కు సూచించారు.అదేవిధంగా,కుమ్మరి సంఘం ఎల్లప్పుడూ ప్రజాప్రతినిధులకు అండగా ఉంటుందని,సామాజిక ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా అధ్యక్షుడు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ,మండల అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు,కొలనుపాక గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షుడు తేరాల సిద్ధులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి కి పాలాభిషేకం చేసిన బీజేవైఎం నాయకులు

జడ్చర్ల డిసెంబర్ 21, (నిజం చెపుతాం) ప్రస్తుతం జరుగుతున్న సీతాకాల పార్లమెంటు బడ్జెట్ స మావేశాల్లో భాగంగా మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు పనికి ఆహార పథకం,అనేది60 సం,, క్రితం బాగా తీవ్రమైన కరువు కాట కాలు ఉన్నప్పుడు అనావృష్టి ఏర్పడి నప్పుడు ప్రజలకు కరు వు ఏర్పడినప్పుడు ఆరోజుల్లో వేరే ఏ పార్టీలు లేవు కాంగ్రెస్, సోషలిస్టు పార్టీలు మాత్రమే వుండేవి, ఆరోజుల్లో ప్రజల్లో చైతన్యం లేదు, ఏనాడూ ఏపా ర్టీ అదికారం లోకి రాలేదు కమీ నిష్ట్ పార్టీ తరువాత పుట్టింది. అలాంటి కరువు రోజుల్లో వరి పంట చాలా తక్కువ వర్షాభావ పంటలే పండేవి ప్రజలు నంది కొండ,పోచంపాడు లాంటి ప్రాజె క్టులకు పోయి మట్టి పనికి పో యి తౌడు రొట్టెలు తిని బ్రతికే రోజులవి,ఆరోజుల్లో గ్రామాలకు రోడ్లు లేవు పనికి ఆహారపథకం పేరుమీద రోడ్డు సౌకర్యం,వ్యవ సాయ పొలాల్లో వరద ఆనక ట్టలు వేయించడం పనికి ఆహా ర పతకం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టింది. ఆరోజుల్లో పైసలిచ్చే వారు కాదు, లెక్క ప్రకారం, జొన్నలు, నూకలిచ్చి, బియ్యం యిచ్చి పని చేయించే వారు,తరువాత కాలక్రమేనా మహాత్మా గాంధీ రోజ్ గార్ యోజనా పథకం పేరు మార్చారు.ఏది ఏమైనా మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు నడుస్తున్న పార్లమెంటు సమా వేశాలలో రైతుల పక్షపాతి కాబట్టి తేది-19-12-2025, నాడు పనికి ఆహార పథకం నువ్వు సాయానికి అను సందానం చేయడం వల్ల డబ్బులు వృదా దుర్వ్యని యోగం కాకుండా రైతులకు మేలు తోడ్పాటు జరుగు తుందని ఆలోచించి పార్ల మెంటు సమావేశాల్లో బిల్లు పెట్టినందుకు ఆదివారం ఉదయం 11గం,, వారి చిత్ర పటానికి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీ, డీకే అరుణమ్మ లకు కృతజ్ఞతా భావనతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవరణలో క్షీరాభి షేకం యంబి బాలకృష్ణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షులు, ఆధ్వర్యంలో చేయడం జరిగింది,పాల్గొన్న వారు ము



చ్చర్ల క్రిష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు,సామలనర్సిమ్లు మండల ఇంచార్జి, పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్య క్షులు మురళీ కృష్ణ, జిల్లా అది కార ప్రతి నిది బుక్కా నవీన్, బీజేవైఎంజిల్లా ఉపాధ్య క్షులు శ్రీనా థ్, ప్రశాంత్, నరేశ్,అంజలమ్మ, గణేష్ తదితరులుపాల్గొన్నారు

## గుండ్లగూడెం వార్డ్ మెంబర్ గంగదారి లత శ్రీనివాస్‌కు మండల కుమ్మరి సంఘం ఘన సన్మానం



ఆలేరు డిసెంబర్ 21 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గుండ్ల గూడెం గ్రామ వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన కుమ్మరి ముద్దుబిడ్డ గంగాధరి లత శ్రీనివాస్ గార్లను ఆదివారం ఆలేరు మండల కుమ్మరి సంఘం తరపున ఘనంగా సన్మానించారు.సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కుమ్మరి కులానికి చెందిన మహిళ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి,మహిళా సాధికారత,పేదల సంక్షేమం,మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండి పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని గంగాధరి లత శ్రీనివాస్ కి సూచించారు.అలాగే కుమ్మరి సంఘం ఎల్లప్పుడూ ప్రజాప్రతినిధులకు అండగా నిలుస్తుందని,సామాజిక ఐక్యతతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా అధ్యక్షుడు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ,మండల అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు తదితర జిల్లా,మండల స్థాయి కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రెడ్లరేపాక నూతన సర్పంచ్

వలిగొండ డిసెంబర్ 21 (నిజం చెపుతాం) ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన రెడ్లరేపాక నూతన సర్పంచ్ బాలస్వామి యాదవ్ ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, మండల నాయకులు ఎండి జానీ పాషా, పంతంగి శ్రీనివాస్, రవిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన సర్పంచ్ ప్రసాద్





యాదగిరిగుట్ట,డిసెంబర్21(నిజంచెవుతాం)ప్రయాణికుల సౌకర్యార్థం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుండి యాదగిరిగుట్ట వయా సాదువెల్లి మీదుగా కొడవటూర్, సిద్దిపేట నూతన ఆర్టీసీ బస్ సర్వీస్ ను ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా సాదువెల్లి గ్రామానికి విచ్చేసిన బస్సుకు సర్పంచ్ సుంకె ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.అనంతరం సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు బస్టాండ్ వద్ద బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, డ్రైవర్, కండక్టర్లకు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. నీ బస్సు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు యాదగిరిగుట్ట బస్టాండ్ నుండి బయలుదేరి 9 గంటలకు కొడవటూరుకు చేరుకుంటుందని, అనంతరం యాదగిరిగుట్టకు చేరుకొని 10 గంటల 30 నిమిషాలకు సిద్దిపేటకు బయలుదేరుతుందని, సిద్దిపేట నుండి మధ్యాహ్నం 1:20 నిమిషాలకు యాదగిరిగుట్టకు బయలుదేరుతుందని మరల సాయంకాలం4 గంటలకు కొడవటూరుకు వెళ్లి తిరిగి రాత్రి 7 గంటల 30 నిమిషాలకు యాదగిరిగుట్టకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులగం రవికుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు డొంకెన బాలరాజు గౌడ్, దుబ్బాసి కుమారస్వామి, డొంకెన శ్రీకాంత్ గౌడ్, ఈడెం రామకృష్ణ,కాకల్ల లావణ్య, ఇంజ మణెమ్మ మరియు బస్సు యజమాని డొంకెన రాములు గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 481 కేసులు పరిష్కారం

**- కక్షిదారులకు కుదిరిన ఒప్పందం**



రామన్నపేట డిసెంబర్ 21 (నిజం చెపుతాం)రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 481 కేసులకు పరిష్కారం లభించింది. ఆదివారం రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లు కలిసి కోర్టు హాల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 112, ప్రీ లిటికేషన్ కేసులు 02, బ్యాంక్ కేసులు 09, ఇతర పిట్టి కేసులు 358 పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు ద్వారా 5,95,169/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రలంకరణ,జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్21,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గోసు కొండ గాలయ్య, గాల్లమ్మ దంపతుల కుమారుడు గోసుకొండ ప్రభాకర్, మల్లిక దంపతుల కుమారులు నాగసువాన్,సుజిత్ నూతన వస్త్రాలంకరణ,కూతురు వమిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,10వ వార్డ్ మెంబర్ నీళ్ల అనిత శంకర్, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,గోసుకొండ లింగస్వామి,గడ్డం యాదయ్య, తదితరులు,పాల్గొన్నారు.





# పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో... డిసెంబర్ 21...నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం కోట హరిజన పేట అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ నందు ఆదివారం ఉదయం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, మెడికల్ ఆఫీసర్ హేమ సుధీర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వారిని సరదాగా లాలించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ.... ఐదు సంవత్సరాల నిండిన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పోలియో రహిత సమాజం మనందరి ఆశయం కావాలన్నారు.కార్యక్రమంలో కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. ఆర్.రాజు,కూటమి నాయకుడు గొల్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శ ఆర్థిక సహాయం





**- ఆర్ఎంపి డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం..**

మాడ్గుల డిసెంబర్ 21 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం బొల్లెమోని లక్ష్మయ్య గుండెపోటుతో అకస్మాత్తుగా మ ృతి చెందాడు.అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన మాడ్గుల ముత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ మ ృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం గ్రామ బిజెపి నాయకులతో కలిసి ఆదివారం ఇరువురి కుటుంబాలను పరామర్శించి చేరో 5వేల చొప్పున బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి అందజేశామనినాయకులు మాదాసు వెంకటయ్య గౌడ్, పెంట మల్ల నర్సింహ్మా, హరీష్ రెడ్డి, భూపేష్ చారి, వార్డు మెంబర్ జవాజి శంకర్,గుండే శ్రీశైలం గౌడ్, కడారి కమలేష్ యాదవ్ ( మల్లేష్), మాదాసు గణేష్, వీరితో పాటు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల సూర్తీతో- రాజ్యాధికారం సాధిద్దాం.

**- బీసీ పొలిటికల్ ఫ్రంట్ గెలుపు.**



సోమాజిగూడ, డిసెంబర్ 21(నిజం చెప్తాం): పంచాయతీ ఎన్నికల్లో 51 శాతం బీసీలు సర్పంచ్ లు గా గెలుపొందడం శు భపరిణామ మని, ఇదే సూార్తితో రాజ్యాధికారాన్ని సాధించుకుందామని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీల గెలుపు బహుజన రాజ్యం ఏర్పడేందుకు తొలిమెట్టు అని పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు ఈ విజయం చెంపపెట్టులాంటిదన్నారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో " పంచాయతీ ఎన్నికల సూార్తితో రాజ్యాధికారం సాదిద్దాం" అనే అంశంపై ఎస్.దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి బాలగౌని బాల్ రాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ తో మాట్లాడుతూ బీసీలు చైతన్యవంతులయ్యారనడానికి పంచాయతీ ఎన్నికల విజయమే నిదర్శనమన్నారు. బీసీల ఐక్యతకు, బీసీ రిజర్వేషన్ల సాధనకు బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యం లో పోరాటాలు ర్యాలీలు, ధర్నాలు అంబేడ్కర్, పూలే విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత వంటి నిర్విరామ కార్యక్రమాలతో బీసీ సమాజంలో కదలిక తీసుకొచ్చామన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా తాము బీసీ ఉ ద్యమాన్ని నడిపించామన్నారు. బీసీల్లో మరింత రాజకీయ చైతన్యం తీసుకొచ్చేందుకు సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపడుతామన్నారు. గత బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో పటేళ్లు, దొరలకు మాత్రమే రాజ్యాధికారం అప్పగించారని, బీసీలను విస్మరించారన్నారు. బిజెపి కూడా ఏనాడూ బీసీలకు మేలు చేయలేదన్నారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాల్సిందిపోయి అగ్రకులానికి కేటాయించి, బీసీ వ్యతిరేక పార్టీగా బిజెపి నిరూపించుకొన్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బిసిలను నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. గత పంచాయతీ ఎన్నికల్లో 22శాతం ఉన్న బిసి రిజర్వేషన్లను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం17 శాతానికి తగ్గించి బిసిలను నట్టేట ముంచిందన్నారు. అయినా, బీసీలు చైతన్యవంతమై జనరల్ స్థానాల్లో సైతం పోటీ చేసి సగానికి పైగా విజయం సాధించారన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టి, బిసీలు ఏకమై ఇదే విజయ సూార్తిని కానసాగించాలని కోరారు. సమావేశంలో ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ యెలికట్టె విజయకుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్ గంగపుత్ర, నగేశ్ ముదిరాజ్ , మల్లేష్ యాదవ్ , సింగం నాగేష్ గౌడ్ , దామోదర్ గౌడ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీతిష్ కుమార్ భేషరతుగా మహిళ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- సయ్యద్ అశ్వాక్ అలి టి.పి.సి.సి,మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**



శేర్లింగంపల్లి డిసెంబర్21 ఆదివారం ( నిజం చెపుతాం న్యూస్ ) బీహార్ సీఎం నితీష్ కుమార్ పిరికిపంద చర్య మహిళా ఆత్మగౌరవం పై దాడి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక ప్రభుత్వ కార్యక్రమంలో నుస్రత్ పర్వీన్ అనే మహిళా వైద్యురాలి హిజాబ్‌ను బలవంతంగా లాగివేయడాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (%బూజజ%) మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అశ్వాక్ అలి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన పత్రిక సోదరులతో మట్లడుతు నితీష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పలనీ డిమాండ్ చేశారు."సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో నితీష్ కుమార్ ప్రవర్తన అత్యంత విచారకరం. ఒక బహిరంగ వేదికపై, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఒక మహిళా హిజాబ్‌ను బలవంతంగా తొలగించడం ఆ మహిళ యొక్క గౌరవం, స్వయంప్రతిపత్తి మరియు గుర్తింపుపై జరిగిన దాడి. ఒక ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గు చేటు , ఇటువంటి ప్రవర్తన సమాజంలో ఆమోదయోగ్యం అనే తప్పుడు సందేశాన్ని ప్రజలకు పంపినట్లవుతుంది. ఒక మహిళ తన విశ్వాసాన్ని ఎలా పాటించాలి లేదా ఎలాంటి దుస్తులు ధరించాలి అని నియంత్రించే హక్కు ఎవరికీ లేదు.""""ఇలాంటి చర్యలు సమాజంలో భయాన్ని పెంచుతాయి, వివక్షను ప్రోత్సహిస్తాయి. అంతేకాకుండా, సమానత్వం మరియు మత స్వేఛ్ేవంటి ప్రాథమిక సూత్రాలను దెబ్బతీస్తాయి. ఈ పిరికిపంద చర్యను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉ ంది. ఇలాంటి అవమానకరమైన పరిస్థితులు ఏ మహిళకు ఎదురుకాకుండా ఉండేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి మహిళలోకానికీ నితీష్ కుమార్ బేషరతు క్షమాపణ చెప్పే వరకు రాజకీయాలకు అతీతంగా మహిళల అత్మ గౌరవం కోసం ప్రతి ఒక్కరు నిలదియలీ మరియు బాధ్యులను జవాబుదారీలుగా చేయాలి.

# గుడ్ న్యూస్ ఇకనుంచి క్యూ లైన్ లో నిల్చవలసిన అవసరం లేదు అందుబాటులోకి కొత్త యాప్

శేర్లింగంపల్లి డిసెంబర్ 21 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్)

ప్రజలు మొబైల్ నుంచి అన్ని సేవలు పొందేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతుంది




ఇక రైతులు మొబైల్ నుంచి యూరియా బుక్ చేసుకునేలా కొత్త యాప్న తీసుకు వచ్చినట్లు ప్రకటించింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర యం తీసుకుంది టీ రేషన్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది ఈ యాప్ లో రేషన్ కార్డుదారులు తమ సమాచారం మొత్తాన్ని చూడవచ్చు తెలంగాణ పౌరసరఫలాల శాఖ ఈ యాప్ రూపొందించింది ఈ యాప్ ద్వారా లాభాలు మీకు ఎంత బియ్యం వస్తుంది ఈ రేషన్ యాప్ లో మీ రేషన్ వివరాలను చెక్ చేసుకోవచ్చు. బియ్యం కోట వివరాలతో పాటు మీరు ఎంత రేషన్ తీసుకున్నారని డీటెయిల్స్ చూడవచ్చు ఇక మీకు కేటాయించిన రేషన్ డీలర్ షాప్ నెంబర్ షాప్ లొకేషన్ తెలుసుకోవచ్చు దీంతో పాటు మీ కుటుంబానికి ప్రతినెలా ఎంతవరకు బియ్యం గోధుమలు ఇతర సరుకులు అందుతాయనేది చెక్ చేసుకోవచ్చు ప్రభుత్వం మీకు ఎంత కేటాయించింది మీరు ఎంత అందుకున్నారు అనే వివరాలు ప్రజలు తెలుసుకునేలా యాప్ రూపొందించారు ఇక రేషన్ కార్డులో మీ కుటుంబ సభ్యుల వివరాలు తనిఖీ చేసుకోవడంతో ఎంత బియ్యం వస్తుంది ఈ రేషన్ యాప్ లో మీ రేషన్ వివరాలను చెక్ చేసుకోవచ్చు. బియ్యం కోట వివరాలతో పాటు మీరు ఎంత రేషన్ తీసుకున్నారని డీటెయిల్స్ చూడవచ్చు ఇక మీకు కేటాయించిన రేషన్ డీలర్ షాప్ నెంబర్ షాప్ లొకేషన్ తెలుసుకోవచ్చు ఇక రేషన్ కార్డులో మీ కుటుంబ సభ్యుల వివరాలు తనిఖీ చేసుకోవడంతో పాటు ఎవరి ఆధార్ కార్డుతో లింక్ అయిందని వివరాలు కూడా తెలుసుకోవచ్చు రేషన్ షాపుకు వెళ్లాల్సిన అవసరం లేదు ఈ యాప్ లోని వివరాలు తెలుగులోనే ఉంటాయి దీంతో గ్రామీణ ప్రజలు కూడా సులువుగా చదవవచ్చు మీకు ఎంత రేషన్ వచ్చింది ఇప్పటివరకు ఎంత రేషన్ కేటాయించారు అనే వివరాలను రేషన్ షాపుకు వెళ్లి డీలర్ను అడగాల్సిన అవసరం ఉండదు మీ రేషన్ కార్డు యాక్టివ్ లో ఉందా లేదా అనే వివరాలు కూడా అందులో చూసుకోవచ్చు ఇలా రేషన్ కార్డుకు సంబంధించిన ప్రతి విషయం ఈ యాప్ లో చెక్ చేసుకోవచ్చు గూగుల్ ప్లే స్టోర్ లోకి వెళ్లి టీ రేషన్ అని సెర్చ్ చేసి యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు యాప్ ఓపెన్ అయ్యాక రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి ఆ తర్వాత స్టాక్ రిపోర్టు లొకేషన్ అనే ఆప్షన్లు కనిపిస్తాయి వాటిని క్లిక్ చేసి మీరు రేషన్ వివరాలు తెలుసుకోవచ్చు

# డా.నీరజా ఫర్టిలైటీ సెంటర్ కీ ముఖ్యఅతిథిగా అనిల్ కుమార్ యాదవ్.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బండ ప్రాంతంలో డా.నీరజా ఫర్టిలైటీ సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు అరకపూడి గాంధీ తో కలిసి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సంతాన లేమి సమస్యను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో క ృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.





# అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

శేర్లింగంపల్లి డిసెంబర్ 21 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్ ) హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తి 814 వ ఉర్సును పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్‌ను సమర్పించారు. అజ్మీర్ షరీఫ్ దర్గా ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యం, ప్రేమ, సోదరభావానికి చిహ్నంగా నిలుస్తుంది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పించిన సందర్భంగా మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , మహమ్మద్ షబ్బీర్ అలీ , ఎంపీ పోరిక బలరాం నాయక్ , పలువురు ఎమ్మెల్యేలు, %ువీ=జు×ూ% వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ , తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ ఖాద్రీ పాషా బియాబని , వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ , మైనారిటీ



ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హంధాన్ తో పాటు ఇతర ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు.

# లైన్స్ క్లబ్ అభయ భంజారా మెంబర్ దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ నగర్ లో మెగా రక్తదాన శిబిరం





సోమాజిగూడ, డిసెంబర్ 21(నిజం చెప్తాం): లైన్స్ క్లబ్ అభయ భంజారా మెంబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఆర్ నగర్ ఉమేష్ చంద్ర స్టాచు ప్రాంగణంలో రక్తదాన శిబిరం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోటా నీలిమ పాల్గొన్నారు, రవికిరణ్ ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. డాక్టర్ కోట నీలిమా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు అలాగే జనరల్ ఫిజీషియన్, నెఫ్రాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ రామన్, ఆర్థోపెడిక్ డాక్టర్ వంశీ నిమ్మగడ్డ, పీడియాట్రిక్ డాక్టర్ ముషారఫ్, డెంటల్ డాక్టర్ హరిదేవరాయ చౌదరి ప్రొఫెసర్,ఐ స్పెషాలిటీ డాక్టర్ సాయికుమార్ నాగేందర్, గైనకాలజీ డాక్టర్ వసుంధర డాక్టర్ స్వర ఈ మెగా క్యాంపులో పాల్గొన్నారు. వచ్చిన పేషెంట్లకు వైద్య పరీక్షల నిర్వహించారు టెక్నీషియన్స్ ఈసీజీ ఉచిత రక్త పరీక్షలు చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ... పదిమందికి ఉపయోగపడే ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లు కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషదగ్గ విషయమని మరి ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ చేసిన లైన్స్ క్లబ్ అభయ బంజారా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవికిరణ్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు, అలాగే రవి కిరణ్ సతీమణి రాజేశ్వరి ఈ కార్యక్రమాన్ని ముందుండి సహకరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నీరజ ఫర్టిలైటీ సెంటర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్

శేర్లింగంపల్లి మజీద్ బండ డిసెంబర్ 21 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బండ ప్రాంతంలో డా.నీరజా ఫర్టిలైటీ సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు అరకపూడి గాంధీ తో కలిసి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతాన లేమి సమస్యను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి మహా పడిపూజ.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ శివాజీ నగర్ లో కన్యస్వామి చందపేట రమేష్ ముదిరాజ్ నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు



ప్రజల పై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అయ్యప్ప స్వామి మాలధారణ వల్ల మనుషులు భక్తి మార్గంలో నడుస్తూ, అయురారోగ్యాలతో ఉంటారని తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో గణేష్ ముదిరాజ్, ఆనంద్ చారి, మహేష్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, పిల్లలు రేయాన్స్ ముదిరాజ్, దక్ష

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లిలో జనచైతన్య ఎస్ సి/ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, జన చైతన్య ఎస్ టీ/ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ కమిటి మరియు గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ లను (ఆట వస్తువులను) పంపిణి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలు, చదువు రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. నిరంతరం శ్రమిస్తే విజయం ఉందని తెలిపారు. ఇవి శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంచడమే కాకుండా, జట్టుగా పనిచేయడం క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు ఓటమిని అంగీకరించి గెలుపు కోసం ప్రయత్నించే తత్వాన్ని నేర్పుతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు నా వంతు సహకారంగా స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.అంబేద్కర్ భవనం అభివృద్ధిలో భాగంగా కమిటి సభ్యులకు ఇచ్చిన మాటప్రకారం తన సొంత ఖర్చులతో ప్రహరీ గోడ, బాత్ రూమ్



మరియు పలు అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గోపినగర్, నెహ్రూనగర్ పరిసర ప్రాంత పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని శుభాకార్యలు మరియు తదితర కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా ఎమ్మెల్యే సహకారంతో మల్టీ పర్పస్ కమిటి హాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్థానికవాసులు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, విషు వర్ధన్ రెడ్డి, గఫుర్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, లింగంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ ప్రెసిడెంట్ బజార్గట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ రంగుల ప్రవీణ్, పీ. ఆనంద్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, సలహాదారులు డాక్టర్ ముసలయ్య, వెంకటేష్ , నరసింహ, ట్రెజరర్ సందీప్, జాయింట్ సెక్రటరీ పి ప్రవీణ్, ఇ. ఆనంద్, దస్తగిర్, సైదులు యాదవ్, ఏజాజ్, యేసు, గండయ్య, సాయినాథ్, రాములు, తుకారామ్, మహిళలు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న రవీంద్రభారతిలో ముదిరాజ్ సర్పంచులకు ఘన సన్మానం

### -చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

సోమాజిగూడ, డిసెంబర్ 21(నిజం చెప్తాం): గ్రామ రాజకీయాలలో ఆదర్శంగా నిలబడే విధంగా గెలుపొందిన సర్పంచ్ , ఉప సర్పంచ్ లను, వార్డు సభ్యులను ఈ నెల 30న రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించడం జరుగుతుందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా గతంలో ఎప్పుడు లేని విధంగా ముదిరాజులు అదుతేమైన విజయాలు సాధించడం జరిగిందన్నారు. వెనకబడిన వర్గాలకు కేటాయించిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా ముదిరాజులు నిలబడి గెలిచారన్నారు. రాష్ట్రంలో ముదిరాజులకు గుర్తింపు తెచ్చే విధంగా విజయం సాధించిన వారందరికీ అభినందనలు తెలిపారు. గెలుపొందిన వారందరినీ అభినందించాలన్న ఉద్దేశంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, గతంలో కంటే ఈ ఎన్నికలలో రెట్టింపు సంఖ్యలో సర్పంచులుగా విజయం సాధించారని కొనియాడారు. ముదిరాజ్ కోపరేటివ్ కార్పొరేషన్ సారధ్యం లోని ముదిరాజ్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి గౌరవ పశు సంవర్ధక, క్రీడా, యువజన, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజు, చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు వివిధ పార్టీల జిల్లా అధ్యక్షులు సంఘాల ముఖ్య నాయకులందరూ హాజరవుతారని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ముదిరాజులు సర్పంచిగా గెలవడం రాజకీయ చైతన్యానికి



నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామాలే రాజకీయాలకు పట్టుబొమ్మని అందుకొరకే ఆ స్థాయి నుండి ముదిరాజులను బలోపేతం చేసి ముదిరాజుల్లో రాజకీయ మార్పు తీసుకురావటమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. రాజకీయ మార్పు లో భాగంగా రాష్ట్రం నుండి సర్పంచులు అందరిని రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే మున్సిపల్ జెడ్పిటిసి , ఎంపీటీసీ ఎన్నికలలో కూడా ఈ విధానం కొనసాగి గ్రామ, మండల జిల్లా స్థాయిలో ముదిరాజులను రాజకీయాలలో బలమైన శక్తులుగా మార్చి రాష్ట్ర రాజకీయాలలో కీలకమైన వ్యక్తులుగా ఎదిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్, డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, %ణూ% పాండు ముదిరాజ్, సలేంద్ర శివయ్య ముదిరాజ్, అల్లు జగన్ ముదిరాజ్, మద్దెల సంతోష్ ముదిరాజు, నిజ్జన రమేష్ ముదిరాజ్, బోళ్ల కరుణాకర్ ముదిరాజ్, బొజ్జ నారాయణ ముదిరాజ్, బొమ్మవేణి రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్, మేర వేణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలలో పాలుగోన్న కర్చర్ల ఎల్లేష్.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేర్లింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఇంద్ర ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో నన్ను సాదరంగా ఆహ్వానించిన ఇంద్ర కి మరియు స్థానిక ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.



# బీజేపీ కంచుకోటను బద్దలు కొట్టిన కాంగ్రెస్

### - .నర్సాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా - ఆడే గజేందర్

ఇచ్చోడ డిసెంబర్ 21(నిజం చెపుతాం)బీ అదిలాబాద్ జిల్లాలో మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జుగ్నాక్ శ్రీదేవి యాదవ్ ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన జుగ్నాక్ శ్రీదేవి యాదవ్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సర్పంచే శ్రీదేవి యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ బీజేపీ కంచుకోటను బద్దలు కొట్టిందని, కాంగ్రెస్ పార్టీని ఆదరించిన



నర్సాపూర్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన అన్నారు.నర్సాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తులకు అన్ని విధాలుగా సహకరిస్తా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరకొండ మధుకర్,కేంద్రే బాపు,సిడం నాగోరావు, సిడం గంగారాం తదితరులు ఉన్నారు.

# బోథ్ పట్టణ కేంద్రంలో బోథ్ ప్రీమియర్ లీగ్ బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు

### - .ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

బోథ్ డిసెంబర్ 21(నిజం చెపుతాం) : అదిలాబాద్ జిల్లా బోథ్ గ్రామ యువతలో క్రీడాసూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా చేస్తున్నారని ఆదివారం టోర్నమెంట్, గ్రామంలో ఐక్యతను, స్నేహభావాన్ని మరింత బలపరుస్తుందని ఆడే గజేందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిర్వాహక కమిటసభ్యులు టీమ్ మెంబర్ల కృషిని నాయకులు అభినందించారు. బోథ్ బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగాలని, గ్రామ యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గోర్ల రాజు



యాదవ్,పాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్,మాజీ ఎంపిటిసి కుర్మే మహేందర్,మాజీ సర్పంచ్ దాస్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్రార్, మొహమ్మద్ ఆత్మ డైరెక్టర్ రహీముద్దీన్ నాయకులు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, అచ్యుతానంద్ రెడ్డి, సన్నీ రెడ్డి, యండి సద్దాం, ఉమేష్ జాదవ్ ఉన్నారు.

# ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ కు ఘన సన్మానం

జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా ఘన విజయం సాధించినకొడప జలే జాక్ ను అలాగే ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి షేక్ సాజిద్ మహమూద్ ఖాన్ ఆయన ఇంట్లో తమ్ముళ్లు కొడుకులు శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ముస్తఫా, మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్, బాబు సెట్ ,షేక్ సాదిక్, సయ్యద్ నౌషద్, మజీద్ ఖాన్, ముహీప్ ఖాన్ గారు మోసిన్ ఖాన్ , ముషారఫ్ ఖాన్, శ్యామ్ రెడ్డి వంశీకృష రెడ్డి మహేందర్ సంతోష్ , గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు, విద్యాలయ స్కూల్ కరెస్పాండ్ నాని, టీచర్స్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి గూడెం "చాకిరేవు "లో డా. అప్పాల చక్రధరి కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు...

డిసెంబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పెంబి మండలంలోని దట్టమైన అటవీప్రాంతంలో, విద్యుత్ కాంతులు , రోడ్డు సౌకర్యం లేని చాకిరేవు లో డా. అప్పాల చక్రధరి కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు ఆదివారం 21-12-2025 రోజున నిర్వహించారు..అక్కడికి చేరుకోవడానికి, సామాగ్రిని మందులను, సిబ్బందిని తరలించడానికి కొసగుట్ట నుండి ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలను ఉపయోగించారు, వాగులు వచ్చిన దగ్గర కాలినడకన నీళ్లను దాటారు.చాకిరేవు, వసుపల్లి, నాయక్ పోడ్ గూడ, కొత్తగూడెం గ్రామాల ప్రజలకు వైద్య శిభిరం నిర్వహించి సుమారు 55 మంది చిన్నపిల్లలను, 70 మంది పెద్దవారిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.సుమారు రెండు లక్షల విలువైన మందులు అందించారు.ఏ రకమైన సౌకర్యాలకు నోచుకోకుండా జీవిస్తున్న వీరికి ఆరోగ్యపరమైన జాగ్రత్తల గురించి డా.చక్రధారి అవగాహన కలిగించారు. పౌష్టికాహార లోపం ఉన్నవారిని గుర్తించి తగుమందులు అందజేశారు. గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల చీకటి పడగానే బయటకు వెళ్లలేని పరిస్థితిని గమనించి ప్రతి ఇంటికి సోలార్ లైటింగ్ లను అందజేశారు.ఆదివాసి గోండు గిరిజన ప్రజలు ఇత్తడి సర్వలు ఆరాధ్యంగా భావిస్తారని నాల్గు గూడెంల ప్రజలకు ఇత్తడి సర్వలు, ముంతలు అందజేశారు. అటవీ ప్రాంతంలో తీవ్రమైన చలిని దృష్టిలో పెట్టుకుని దుప్పట్లు, స్వెట్టర్లు అందజేశారు. గ్రామ ప్రజలందరు పండుగలు, జాతరాలు, వివాహాల సందర్భంగా వంటలు చేసుకోవడానికి విలువైన వంట సామాగ్రిఅందజేశారు.వారంతపు సతనుండి సరుకులు తెచ్చుకునేటట్లు బ్యాగులను అందజేశారు. దట్టమైన అరణ్యంలో నివసించే ఆదివాసులకు డా. అప్పాల కావేరి ఫౌండేషన్ సేవలు అందడం అభినందనీయం అని వక్తలు డా.తుమ్మల దేవరావ్, నేరెళ్ల హన్మంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేందర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆశిష్, డా. శ్రీనివాస్, మైస అరవింద్, పోలీస్ భీమేష్, దీపక్ రెడ్డి, రాజేష్ వార్డ్ మెంబర్ జంగుబాయి, హేమంత్ గ్రీష్మ,గ్రామ పటేల్ తదితరులు పాల్గొన్నారు.ఉదయం 6 గంటలకు బయలుదేరిన ఫౌండేషన్ బృందంనిర్మల్ నుండి తెచ్చుకొన్న అల్పాహారాన్ని మార్గమధ్యంలో తిని, తెచ్చుకొన పులిహోరను క్యాంపు తర్వాత అటవీ ప్రాంతంలో మధ్యాహ్న భోజనంగా స్వీకరించారు.లు...



## ఆర్మీ ఉద్యోగం సాధించిన వ్యక్తికి ఘన సన్మానం!!

జన్నారం,డిసెంబర్ 21,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామానికి చెందిన పోకల విష ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైనందున ఆదివారం రోజున బీసీ సంఘం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శాలువా కప్పి,పూల మాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా యూత్ సభ్యులు మాట్లాడుతూ పట్టుదల,క్రమశిక్షణతో ఆర్మీ ఉద్యోగం సాధించిన పోకల విష ను ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా దేశ సేవలో ముందుకు సాగాలని కోరారు.సైన్యంలో చేరడం కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని,అదొక గొప్ప బాధ్యత అని,దేశ భక్తికి చిహ్నమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు లేష్,రమేష్,శ్రీకాంత్,వెంకటచారి,మల్లేష్,గోపాల్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మూడవ విడతలో గెలుపొందిన నూతన సర్పంచులు ఉప సర్పంచులు

**- సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఇచ్చోడ డిసెంబర్ 20 (నిజం చెపుతాం):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మూడో విడత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ లుశనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందరరేగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. సవర్గావ్(నెరడిగొండ),తేజపూర్,వాగ్దారి, వడూర్గురుజ(గుడిహత్నూర్),జెండగూడ. బుద్దికొండ,బుర్కపల్లి,కొరటికల్ బి, బాబేర,బాబేరతాండ,గులాబ్ తాండ, బుగ్గరం,చిన్న బుగ్గరం,నారాయణ పూర్,మంజిరామ్ తాండ,అర్లి కే, పొచ్చర,బొరిగావ్,ఇస్పూర్,మాన్కపూర్ దేవులనాయక్ తాండ, వర్తమన్నూర్,తలమడుగుడోర్లి,వాంకిడి,తోషంతాండ,గోకొండ,మం దబోడ, బర్లగొంది,సీతాగొంది,బంధం,నిగినిసోయంగూడ,కుమారి,టెంబిమో ర ండి,లింగపూర్, మచ్చపూర్,చింతలబోరి,వైజాపూర్,మల్కాపూర్,సాకేర,కొటబి,సుంకి డి,లింగట్ల గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్యూర్ డైరీ చైర్మన్‌ను కలిసిన నూతన సర్పంచ్ జగదీష్ రెడ్డి

**- మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ నీ మర్యాదపూర్వకంగా జైనథ్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గడ్డం మమత జగదీశ్ రెడ్డి**

ఇచ్చొడ డిసెంబర్ 21(నిజం చెపుతాం) :ఆదిలాబాద్ జిల్లా రెండో విడత ఎన్నికలలో ఘన విజయం సాధించిన సర్పంచ్ నా ప్రియ మిత్రుడు గడ్డం మమత జగదీష్ రెడ్డి ఆయన ప్యూర్ డైరీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ నీ బిజినెస్ మెనును ఆదివారం కలిశారు . ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రక్త బంధువుడైన జగదీశ్ రెడ్డి ఆయన తన వెన్నంటూ ఉంటూ సలహా సూచనలు ఇస్తూ విజయం దిశగా విజయం సాధించడానికి ముఖ్య కారణం ప్యూరీ డైరీ చైర్మన్ ఎండి అన్సర్ రే కారణమని గడ్డం జగదీశ్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలోసంజయ్ నగర్ కాలనీ మసీదు-ఎ-ఫాతిమా అధ్యక్షుడు షేక్ గౌస్, ఇరానే అహ్మద్ మరియు హాఫీజ్ ఇమ్రాన్, షేక్ జబీర్, ఆదినాథ్, రాకేష్, సుశీల్, శ్రీకాంత్ ,డైరీ తదితరులు గ్రామస్తులు,పాల్గొన్నారు.




## విద్యార్థి సంఘాల నాయకుల మీద జర్నలిస్టుల మీద కేసులు ఎత్తివేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థుల బస్సుల కోసం ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద, వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద, ఆర్టీసీ వారు పెట్టిన అక్రమ కేసుల ను ఎత్తివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మరికల్ మండల కమిటీ ఆధ్వర్యంలో హెచ్చరించారు. ఈ సందరరేగా పి డి ఎస్ యూ మండల అధ్యక్షుడు పి.సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల బస్సుల కోసం నిరీక్షిస్తున్న విద్యార్థుల తరఫున వారికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల సంఘం నాయకులు అన్ని విద్యార్థి సంఘాల నాయకులు వారికి బస్సు సౌకర్యం కల్పించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్నారని కనీసం విద్యార్థుల దగ్గరికి వచ్చి డిపో అధికారులు కనీసం వారి బాధ్యత కలిగించాల్సిన సమాధానాలను కూడా ఇవ్వకపోవడం అలాగే విద్యార్థులని తక్కువ చేసి మాట్లాడడం సరైనది కాదని అన్నారు. అట్లాగే అక్రమ కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ఆర్టీసీ అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.ఇప్పటికీ ఆర్టీసీ డిపో అధికారులమీద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉందని అనేక ఆరోపణలు ఉన్నాయి , ఇవి మార్చుకో పొగ మళ్లీ వారి మీద కేసులు పెట్టడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బస్సు డిపో మేనేజర్ లావణ్య గారును వెంటనే సస్పెండ్ చేయాలని వారు అన్నారు. ఒకవేళ లేని పక్షంలో పి డి ఎస్ యూ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థితో కలిసి రోడ్డెక్కి ధర్నాలు చేపడతామని వారి హెచ్చరించారు.



## నూతన సర్పంచ్‌ని సన్మానించిన ఆడే గజేందర్

నేరడిగొండ డిసెంబర్ 21(నిజం న్యూస్, ప్రతినిధి ):నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బజార్ హత్నూర్ మండలంలోని రాంపూర్ గ్రామ నూతన సర్పంచ్ పెందుర్ గంగమణి వారితో పాటు వార్డు సభ్యులు సుదర్శన్, నాగోరావు ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పటేల్ పెందుర్ లింగు, మెస్రం నాందేవ్,నాగోరావు, జైవంత్ రావు,గోవింద్ రావు,సుదర్శన్, ముకుంద్ రావు, శంకర్ తదితరులు ఉన్నారు.



## నూతన సర్పంచ్‌కు సన్మానం

గుడిహత్నూర్, తాంసి, డిసెంబర్ 21 (నిజం చెపుతాం ప్రతినిధి),తాంసి మండలం లోని, నూతనంగా ఎన్నికైన, కప్పర్ల గ్రామ సర్పంచ్, గంద్రత్ అరుణ్ కుమార్ ని, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు ఆయన నివాసం లో శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో, తాంసి కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు కౌడాల నారాయణ,కప్పర్ల మాజీ ఎమ్ పి టి సి కౌడలా భాగ్య లక్ష్మి సంతోష్, మరియు రాథోడ్ బాపూరావు యువసేన అధ్యక్షుడు మెంచు కాంతారావు తదితరులు ఉన్నారు.



## మిర్చి రైతన్నలు గెట్టిక్కేనా..





**- మిర్చి కోతలు.. వేసంగిదల్వా వరి నాట్లు ప్రారంభం.....**

చర్ల డిసెంబర్ 21 (నిజం చెపుతాం) మండలంలో ఒకపక్క మిర్చి కోతలు మరో పక్క వేసంగి దాల్వా వరి నాట్లు మొదలు కావడంతో రైతన్నలు పనుల్లో నిమగ్నమయ్యారు. ముదురుగా మిర్చి మొక్కేతలు వేచిన రైతన్నలు పిచ్చి కోతలు ప్రారంభించారు. ఇటు మిర్చి కోతలు అటు వేసంగి ధాల్వ వరి నాట్లు ఒకేసారి రావడంతో రైతన్నలు ముమ్మ రంగా పనుల్లో నిమగ్నమయ్యారు. గత సంవత్సరం మిర్చి దిగుబడులు రైతన్నలు భారీ పెట్టుబడులు పెట్టి దిగుబడులు ఎకరానికి 30 నుండి 35 క్వింటాలు వచ్చిన మిర్చికి ధర లేకపోవడంతో అప్పుల్లో కూరుకు పోయారు ఈ సంవత్సరం కొమ్మ కుళ్లతె గుళ్ళు రావడంతో పెరుగుదల ఆగిపోయి కాపు లేకపోవడం దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతన్నలు తెలిపారు. ఈ సంవత్సరం ఎకరానికి 10 నుండి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడానికి కష్టంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు ఈసంవత్సరం మర్చి కి ధర ఉంటే తప్ప రైతన్నలు అప్పుల్లో నుండి బయట పడే పరిస్థితి ఉందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**-వేసంగి దాల్వా వరి నాట్లు ప్రారంభం..**

మండలంలో వేసంగి దాల్వ వరి నాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి విద్యుత్ మోటార్ల కింద కమర్షియల్, సీడ్ ఆడ మగ వరి నాట్లు సుమారు 2000 ఎకరాలు రైతన్నలు సేద్యం చేస్తున్నారు గత సంవత్సరం ఒక ఎకరానికి 30 నుండి 40 బస్తాల వరకు దిగుబడులు రాగా ఈ సంవత్సరం వరుస తుపానుల కారణంగా దిగుబడులు తగ్గిపోయాయి ఒక ఎకరానికి బిపిటి 15 నుండి 20 బస్తాలు దిగుబడి రావడం కష్టంగా ఉందని వేరే రకాలు 25 నుండి 30 బస్తాల వరకు దిగుబడులు వస్తున్నాయని వరి పంటలో పెట్టుబడులు సరిపోవడం తప్ప మిగిలింది ఏమీ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సంవత్సరం వరి పంటకు. మిర్చి పంటకు దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు తెలిపారు

## గాంధీ పేరును తొలగించే కుట్రలకు గట్టి నిరసన

**మణుగూరులో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే బీజేపీ కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించింది.ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి జాతీయ రహదారి వరకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేత ృత్వం వహించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును పేదల ఉపాధికి భరోసా ఇచ్చే జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం కేవలం పేరు మార్పు కాదని, ఇది దేశ చరిత్ర, విలువలు, ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్యగా అభివరి ంచారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షానే నిలబడిందని, కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. గాంధీ ఆలోచనలు, ఆయన పేరు ఈ పథకంతో అనుసంధానంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.





## ఈ నెల 23 న "మీ డబ్బు , మీ హక్కు" పై ప్రత్యక అవగాహనా సదస్సు.

**- ఇంఛార్జి కలెక్టర్ గంగ్వార్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 ( నిజం చెపుతాం)కేంద్ర ప్రబుత్వ ఆర్థిక మంత్రి త్వ శాఖ పరిదిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు మీ హక్కు" అనే ఇతివ ృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికకపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను పరిస్కరించేందుకు చేపట్టిన కార్యక్రమం 31 వారుకు కొనసాగుతుందని నారాయణపేట జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంచిత గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరె న్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ, ఐ ఆర్ డి ఎ బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23 వ నారాయనపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరుకు శిబిరం నిర్వహించనట్లు తెలిపారు. బాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకొని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ (హెచ్టిటిపి//ఉద్గం. ఆర్బిఐ ఓ ఆర్ జి ఇన్/అన్క్లేమేడ్ - డిపాజిట్స్/చ/లాగిన్) ద్వారా పొందవచ్చని , క్లెయిమ్ చేసుకొని ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీమా సంస్థ ని, సంప్రదించవచ్చని,ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# న్యాయ ఫలాలు బాధితులకు అందేలా చూడాలి

హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెబుతాం న్యూస్ న్యాయాన్ని కోరుకుంటూ కోర్టులను ఆశ్రయించిన బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాకృష చౌహాన్ న్యాయవాదులను కోరారు. ఆదివారం స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ న్యాయవాదులు అనునిత్యం అధునాతన న్యాయ గ్రంథాలను, న్యాయ శాస్త్రాలను, ఉన్నత న్యాయస్థానాలు వెలువరించే తీర్పులను నిరంతరం చదువుతూ న్యాయ విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. హుజూర్ నగర్ కోర్టులో తను అతి కొద్ది కాలం పాటే పని చేసినప్పటికీ న్యాయవాదులు నాకు సహకరించిన తీరు ఈ ప్రాంత వాతావరణం ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు. తన విధి నిర్వహణలో భాగంగా ఏదైనా సందర్భంలో కఠినంగా వ్యవహరించినట్లయితే అది వృత్తిపరమైన చర్య తప్ప వ్యక్తిగతం కాదన్నారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు మాట్లాడుతూ తమకు ఉద్యోగ పరంగా ఏదైనా సందేహం ఏర్పడినప్పుడు అదనపు జిల్లా న్యాయమూర్తి చేత నివృత్తి చేసుకునే వారమని ఉద్యోగ పరంగా వారు మాకు అనేక రకాలుగా సహకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి కొద్ది కాలం పాటే ఇక్కడ పనిచేసినప్పటికీ తమలో ఒకడిగా మిళితమై పోయారని ప్రస్తుతం అతనిని వదిలి పెట్టుకోవడం తమకు ఇబ్బందిగా మారిందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా త్వరలోనే పదోన్నతి పొంది తిరిగి తమ జిల్లాకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అదనపు జిల్లా న్యాయమూర్తి దంపతులు రాధాకృష చౌహాన్, డాక్టర్ జ్యోతి లను పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు రవికుమార్, ధూళిపాల శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, శ్రీవల్లి, కొట్టు సురేష్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, మద్దుల నాగేశ్వరరావు, రామినేని వెంకటేష్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, ఎమ్మెస్



రాఘవరావు, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, దీపిక, సంధ్య, కుక్కడపు నరసింహారావు, ఒట్టికూటి అంజయ్య, అడవి రాముడు, బుడగ నరేష్, సైదా హుస్సేన్, చిట్టి పోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక చైతన్యం, సామాజిక విలువలతో కొనసాగుదాం




హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ సాంస్కృతిక చైతన్యం సామాజి క విలువలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఇస్కాఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్ రావు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో ఇస్కాఫ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భిన్నమైన సంస్కృతులను ఐక్యం చేస్తూ అభివృద్ధి కోసం కదలాలని పిలుపునిచ్చారు. మేధావులు కళాకారులు విద్య సామాజిక అభివృద్ధిలో భాగ స్వాములుగా మారాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా ఇస్కా ఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఇస్కాఫ్ జిల్లా అధ్యక్షుడి గా కాంచనపల్లి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దొంతగాని సత్యనారాయణ తో పాటు కార్య వర్గ సభ్యు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పివి దుర్గాప్రసాద్ ధర్మూరి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయ వాది శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ అంజయ్య, దేవిశెట్టి పద్మ,జగన్మోహన్ రెడ్డిగోపన బోయిన వెంకటేశ్వర్లు, గొట్టిము క్కల రాములు చంద్రమౌళి జగ న్ నాయక్, బత్తిని ధర్మయ్య, నర సింహారావు తదితరులు పాల్గొ న్నారు

# నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో ప్రథమ పౌరుడిగా బాధ్యతలు నిర్వహించాలి

**- అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తూ గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడాలి.**

**- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

కోదాడ, డిసెంబర్ 21 ( నిజం చెపుతాం న్యూస్)కోదాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను కోదాడ పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,గెలిచిన వారికి అభినందనలు తెలుపుతూ ఓడిపోయిన వారికి పార్టీ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి 25 నుంచి 30 ఇందిరా మిల్లులు మంజూరు చేసేందుకు అర్హుల జాబితా తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడు కడుపునిండా అన్నం తినేలా ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, యువతకు ఉద్యోగ కల్పన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కోదాడ పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి అప్డేట్ చేపించి నిర్మాణ పనులుజరుగుతున్నాయని, అలాగే 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేపించి త్వరలో పనులుప్రారంభమవుతాయనిఅన్నారు.పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో వందల కోట్లతోరహదారులు నిర్మిస్తున్నామని పాత సబ్ స్టేషన్ లకు మరమ్మత్తులు చేపించి, నూతన సబ్ స్టేషన్ లను నిర్మించి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు.మోతె మండలంలో 300 కోట్ల రూపాయలతో 45 వేల ఎకరాలకు నీరు అందించే మోతె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేసి భూసేకరణ పనులు జరుగుతున్నాయని, రెడ్లకుంట లిప్ ఇరిగేషన్ కు 40 కోట్లు మంజూరు చేసి వచ్చే జూన్ నాటికి అందుబాటులో కి తెచ్చేలా పనులు జరుగుతున్నాయని, శాంతినగర్లో 50 కోట్లతో 5000 ఎకరాలకు నీరు అందించేలా నూతన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు జరుగుతున్నాయని జూన్ చివరి నాటికి పూర్తయి సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని, ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ కు మరమ్మతులు చేపట్టి పైపులైన్లునిర్మించామని,రెడ్లకుంట మేజర్ కాల్వకు లైనింగ్ చేస్తున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీరందించి సస్య శ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయమయ్యాయని గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఓట్లు వేశారని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ కావడం చాలా బాధాకరమని ఇలాంటి రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించకూడదని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.గ్రూప్ తగాదాల వల్ల కొన్నిచోట్ల తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నాయకుల తగాదాల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హెచ్చరించారు.కోదాడనియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో





అభివృద్ధి చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,నేను నిరంతరం కృషి చేస్తున్నామని 2023 డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి నేటి వరకు ఎలాంటి సెలవులు తీసుకోకుండా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలో అలా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని మీరు గర్వించేలా మీ ఉత్తమన్న నిజాయితీగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చే ఐదేళ్లు కూడా మన ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఈ ఎనిమిదేండ్లు కోదాడ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తదుపరి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన నూతన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,పి సి సి డెలిగేట్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు

**- మండల యువజన నాయకులు: దారం రమేష్**



నాగారం డిసెంబర్ 21.నిజం చెపుతాంతేది 22-12-2025 నాడు ఉదయం 9:00 గంటలకు ఫణిగిరి గ్రామ పంచాయతీలోహో నూతన సర్పంచ్ గా ఎర్ర సావిత్రి యాదగిరి ప్రమాణ స్వీకారం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, మరియు మహిళా నాయకురాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి సి ఐ నాయకులు, %చీూఖ×% నాయకులు,సేవాదళ్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మరియు ఫణిగిరి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఎర్ర సావిత్రి యాదగిరి ఇంటి నుండి భారీ ర్యాలీగా అధిక సంఖ్యలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం వద్దకు చేరుకొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని గ్రామపంచాయతీలో ప్రమాణ స్వీకారానికి విచ్చేయవలసిందిగా మండల యువజన నాయకులు రమేష్ కోరారు

# బూరుగడ్డ దేవాలయంలో సుప్రభాత సేవ కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ట్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఈరోజు అరవరోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ. శ్రీకృష గోదా అష్టోత్తర శతనామావళి. సేవా కాలం. ఆరిగింపు మంగళ శాసనం. పాసురు తాత్పర్యం. పల్లకి సేవ. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.ఈ కార్యక్రమంలోఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. పి..శ్రీనివాసచార్యులు. రంగా చార్యులు. మరియు యరగాని గోపాలం. పూర , గురవయ్య. సత్యనారాయణ. బ్రహ్మం. వెంకటేశ్వర్లు. కొత్త కళావతి. లక్ష్మి. అనసూర్య. ఉషారాణి. పుష్ప. మమతా. అరుణమ్మ. సక్కుబాయమ్మ. ఎలమంచమ్మ. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నూతన సర్పంచుల సన్మాన మహోత్సవ వేడుకలు

కోదాడ, డిసెంబర్ 21( నిజం చెపుతాం) నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో ప్రథమ పౌరుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తూ గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.కోదాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను కోదాడ పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,గెలిచిన వారికి అభినందనలు తెలుపుతూ ఓడిపోయిన వారికి పార్టీ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి 25 నుంచి 30 ఇందిరా ఇల్లులు మంజూరు చేసేందుకు అర్హుల జాబితా తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడు కడుపునిండా అన్నం తినేలా ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, యువతకు ఉద్యోగ కల్పన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కోదాడ పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి అప్డేట్ చేపించి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అలాగే 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేపించి త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు.పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో వందల కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామని పాత సబ్ స్టేషన్ లకు మరమ్మత్తులు చేపించి, నూతన సబ్ స్టేషన్ లను నిర్మించి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు.మోతె మండలంలో 300 కోట్ల రూపాయలతో 45 వేల ఎకరాలకు నీరు అందించే మోతె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేసి భూసేకరణ పనులు జరుగుతున్నాయని, రెడ్లకుంట లిప్ ఇరిగేషన్ కు 40 కోట్లు మంజూరు చేసి వచ్చే జూన్ నాటికి అందుబాటులో కి తెచ్చేలా పనుల జరుగుతున్నాయని, శాంతినగర్లో 50 కోట్లతో 5000 ఎకరాలకు నీరు అందించేలా నూతన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు జరుగుతున్నాయని జూన్ చివరి నాటికి పూర్తయి సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని, %=% 9 లిఫ్ట్ ఇరిగేషన్ కు మరమ్మతులు చేపట్టి పైపులైన్లు నిర్మించామని,రెడ్లకుంట మేజర్ కాల్వకు లైనింగ్ చేస్తున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీరందించి సస్య శ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయమయ్యాయని గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఓట్లు వేశారని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ కావడం చాలా బాధాకరమని ఇలాంటి రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించకూడదని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.గ్రూప్ తగాదాల వల్ల కొన్నిచోట్ల తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నాయకుల తగాదాల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హెచ్చరించారు.కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,నేను నిరంతరం కృషి చేస్తున్నామని 2023 డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి నేటి వరకు ఎలాంటి సెలవులు తీసుకోకుండా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలో అలా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని మీరు గర్వించేలా మీ ఉత్తమన్న నిజాయితీగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చే ఐదేళ్లు కూడా మన ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఈ ఎనిమిదేండ్లు కోదాడ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తదుపరి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన నూతన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించారుఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,పి సి సి డెలిగేట్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పూసల కుల ఐక్యతకు నిదర్శనం

**- ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్యకు ఘన సన్మానం**

**- బీసీల రాజ్యాధికారానికి ఇదే తొలి అడుగు : బుర్ర సోమేశ్వర్ గౌడ్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 21 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోని పూసల కుల సంఘం భవనంలో పూసల సంఘం ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు ఘన సన్మాన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విప్పల సింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికైన గోరంట్ల కనకయ్యను పూసల కులస్తులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసంతో పదవిని దక్కించుకున్న కనకయ్య సేవాభావాన్ని నాయకులు కొనియాడారు.అదేవిధంగా పూసల సంఘం భవనానికి తొలిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్ను ప్రత్యేకంగా సన్మానించారు.